క్లుప్తంగా

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



జనగామ: దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ జనగామ పట్టణానికి వచ్చిన సందర్భంగా పలువురు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణానికి వస్తున్న సందర్భంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ, నాయకులు మేడ శ్రీనివాస్, జమాల్‌షరీఫ్, కౌన్సిలర్లు వంగాల కళ్యాణిమల్లారెడ్డి, గాదెపాక రాంచందర్, జక్కుల అనితవేణుమాదవ్, మంత్రి సుమలతశ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలన సాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

● మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలన సాగిస్తున్నారని, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్టుకు నిరసనగా స్థానిక బస్టాండ్ సమీపాన అంబేడ్కర్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేడ్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు మాచర్ల గణేష్, మారపాక రవి, మహేందర్‌రెడ్డి, కనకం గణేష్, ఆకుల కుమార్, తాటికొండ సురేష్, ఆగారెడ్డి, గుండె మల్లేష్, కుంభం కుమార్, ఆరెల్లి అశోక్, గాదె రాజు, గోవిందు అశోక్ పాల్గొన్నారు.

ఆదుకున్న స్నేహితులు



చిల్పూరు: నడుము కింది భాగంలో ప్రమాదకర గడ్డ ఏర్పడి మంచానికే పరిమితమైన వ్యక్తికి ఆపరేషన్ చేయించి స్నేహితులు ఆదుకున్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన గాడిపల్లి రమేశ్ కొన్నేళ్లుగా నడుము కింద గడ్డ పెరగడంతో పలు ఆస్పత్రులు తిరిగినా ఫలితం లేకుండా పోయింది. చికిత్సకు డబ్బులు లేక మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న నా ఆలోచన రైతు నేస్తం కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బోగం రామచంద్రయ్యలు తోటి స్నేహితురాలు జ్యోతికి విషయాన్ని తెలిపారు. వెంటనే ఆమె కుమారుడు డాక్టర్ గౌతంరెడ్డి ఆధ్వర్యంలో రూ. 60 వేలు ఖర్చయ్యే ఆపరేషన్ ఉచితంగా చేశారు. దీంతో తన ప్రాణాలను కాపాడిన మిత్రులకు రమేశ్ ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

జఫర్‌గఢ్: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల పట్ల ఎవరూ వివక్షత చూపొద్దన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భాస్కర్, రిసోర్స్ పర్సన్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

చిల్పూరు: ఈనెల 9 నుంచి నిర్వహించనున్న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడంతో పాటు వాల్మీకి సమాఖ్య నిధులకోసం చర్చ జరపాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, బోగి రాజయ్య, పసుల వెంకటేష్, బలంతుల కిషన్, బోగి మోహన్, బెరుగు భరత్, పెనుకుల మహేందర్ ఉన్నారు.

బిల్లులు చెల్లించాలి



దేవరుప్పుల: ఆరుగాలం శ్రమించి ప్రత్యామ్నాయ ఆదాయం కోసం పాల సేకరణ కేంద్రంలో పాలు పోస్తే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, సత్వరమే వాటిని చెల్లించాలని మాదాపురం పాడిరైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి మండలంలోని మాదాపురం విజయ డెయిరీ సంబంధిత పాల ఉత్పత్తిదారుల సంఘం భవనం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు.

ప్రమాదకరంగా మలుపు

● హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

దేవరుప్పుల: మండలంలోని కడవెండి శివారు రంభయ్యకుంట కట్ట మూలమలుపు ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. కోలుకొండ, పెద్దతండా, చౌడూరు, రామచంద్రాపురం, అప్పిరెడ్డిపల్లె, రంబోజీగూడెం, పెద్దతండాకు చెందిన ప్రజలు కడవెండి మీదుగా మండల కేంద్రానికి నిత్యం వెళ్తుంటారు. ఇలాంటి అత్యవసరమైన రోడ్డులో రంభయ్యకుంట కట్ట మూలమలుపు వద్ద పిచ్చిచెట్లు పెరిగాయి. దీంతో వాహనదారులు ఎదురుగా వచ్చేవి కనిపించక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు మలుపు వద్ద సత్వరమే కంపచెట్లను తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని వాహనదారులు కోరుతున్నారు.



కడవెండిలో ప్రమాదకరంగా మారిన రంభయ్యకుంట కట్ట మలుపు

అక్రమాలకు అడ్డుకట్ట వేయండి

● అదనపు డీఆర్‌డీఓ చంద్రశేఖర్

బచ్చన్నపేట: జాతీయ గ్రామీణ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలను తీసుకుంటామని అదనపు డీఆర్‌డీఓ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ పథకం 16వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలోని 26 గ్రామాల్లో బృందం సభ్యులు తనిఖీ చేసిన వివరాలను ప్రజావేదికలో వివరించారు. దస్తావేజుల నిర్వహణ లేదని, మస్టర్లలో అధికారులు సంతకాలు చేయకుండానే వేలల్లో బిల్లులు చెల్లించారని ఆడిట్ సిబ్బంది వివరించారు. పలు గ్రామాల్లో కూలీలు ఆదివారం కూడా పని చేసినట్లు గుర్తించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యంతో పలువురికి కూలి అందక నష్టపోయారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో 8 మంది కూలీలు హైదరాబాద్‌లో ఉంటుండగా వారు పనిచేసినట్లు బిల్లులు చేశారన్నారు. అలాగే మన్సాన్‌పల్లిలో కూలీల వద్ద ఫీల్డ్ అసిస్టెంట్ రూ. 200 వసూలు చేసినట్లు గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో డీవీసీ నాగేశ్వర్‌రావు, ఆడిట్ అధికారులు రాజు, రాజవర్ధన్‌రెడ్డి, ఏపీఓ కృష్ణ, బృంద సభ్యులు దత్తు, అశోక్, మౌనిక, ఎఫ్ఏలు, టీఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

ప్రజారోగ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమైందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన 102 వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మండల వైద్యాధికారిణి పూజ, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల ఆండాలు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం చిన్నమడూరులో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించి రైతుల అకౌంట్లో డబ్బులు పడుతున్న తీరుపై ఆరా తీశారు.



102 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు మంద జశ్వంత్, లకావత్ దీపిక, 9వ తరగతి విద్యార్థిని మాచర్ల రిశిత రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం దామెర శారోన్, పీడీ హరిత తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇటీవల వరంగల్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● సీఐ అబ్బయ్య

నర్మెట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ ముసుకు అబ్బయ్య అన్నారు. స్థానిక మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పుష్పకుమారి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం ఆకాశమే హద్దుగా పరుగులు తీస్తుంటే మరొక వైపు అదే విజ్ఞానంతో పలువురు వక్రమార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. వారిపట్ల మనం జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నిత్యం మనం ఉపయోగించే సెల్ ఫోన్‌తో లాభాలతో పాటుగా నష్టాలు సైతం ఉన్నాయని అపరిచితులకు వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంకు వివరాలను, ఓటీపీలను తెలియజేయరాదని, అనవసరమైన లింకులను ఓపెన్ చేయొద్దని అన్నారు. అనంతరం సీఐని అధ్యాపక బృందం శాలువాతో సత్కరించారు. ఐసీఐసీఐ పౌండేషన్ రాజేందర్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ అబ్బయ్య

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



చిల్పూరు: మల్కాపూర్‌లో..



రఘునాథపల్లిలో..



కొడకండ్లలో..కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. దేశానికి దశ దిశ దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేడ్కర్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



జనగామ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు



జనగామ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



బచ్చన్నపేటలో..



స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అంబేడ్కర్ వర్ధంతిలో డీఈ రాంబాబు తదితరులు



నర్మెట: నివాళులర్పిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు



జఫర్‌గఢ్: రఘునాథ్‌పల్లిలో..



స్టేషన్‌ఘన్‌పూర్: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య




స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ శంకర్‌నారాయణ తదితరులు



లింగాలఘణపురంలో..

హైదరాబాద్ సిటీ గ్రంథాలయ చైర్మన్‌గా ఉపేందర్‌రెడ్డి



తరిగొప్పుల: హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థచైర్మన్‌గా తరిగొప్పుల మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని నియమిస్తూ తెలంగాణ విద్యాశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన వరంగల్ డీసీసీ డైరెక్టర్‌గా ఉమ్మడి నర్మెట మండల పీఏసీఎస్ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ సిటీ గ్రంథాలయం సంస్థ చైర్మన్‌గా ఎంపికకావడంతో మండల ప్రజలు, బొంతగట్టు నాగారం ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఐకేపీ సెంటర్‌లో ధాన్యం చోరీ

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో నిల్వ చేసిన ధాన్యాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్వింటా చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన బోగం రాజయ్య తను పండించి మూడు ట్రాక్టర్ల ధాన్యాన్ని ఐకేపీ సెంటర్‌కు తీసుకొచ్చాడు. శుక్రవారం తూర్పాల పట్టి తూకం వేసేందుకు ఉదయం రాగా ఒకపక్క కవరు తీసి ఉన్నట్లు గుర్తించి తోటి రైతులతో కలిసి పరిశీలించగా అందులో క్వింటా ధాన్యం చోరీకి గురైనట్లు గుర్తించాడు. నిర్వాహకులను అడిగితే సరైన సమాధానం చెప్పక పోవడంతో ఏఈఓ బూర్ల నర్సింహులుకు ఫిర్యాదు చేశారు.

బియ్యం పంపిణీ

పాలకుర్తి: లక్ష్మీనారాయణపురం గ్రామంలో మద్దికుంట్ల వెంకటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శుక్రవారం మహారాజ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు. బానోత్ మహేందర్ నాయక్, లకావాత్ వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణపురంలో..

పాలకుర్తి టౌన్: మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన యువకుడు మద్దికుంట్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శుక్రవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు చిలకాని భాస్కర్ సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. శ్రీకాంత్, జీడీ హరీశ్, కుమారస్వామి ఉన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ గ్రామానికి చెందిన బీమగోని కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం బీజేపీ నాయకుడు గుగులోత్ మధునాయక్ ఆధ్వర్యంలో కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. యుగందర్‌రెడ్డి, చందర్, రాములు, భిక్షపతి, రాహుల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జనగామ పట్టణానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వస్తున్న సందర్భంగా ఆమె కార్యక్రమాలను అడ్డుకోకుండా ముందస్తు అరెస్టు చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. మల్లారెడ్డి, నరేందర్, వేణుగోపాల్, యాకంరెడ్డి, క్రాంతి కుమార్, సురేష్ తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ

నర్మెట: యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రకటించగా మండల పార్టీ కార్యాలయంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా ఫరీదుల లింగం, నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా లింగాల ప్రశాంత్, మండల అధ్యక్షుడిగా బుర్ర నరేశ్, ఉపాధ్యక్షులుగా శివరాత్రి మహేష్, గొట్టె రాజశేఖర్, భూక్య పవన్, ప్రధాన కార్యదర్శులుగా బొలగం రాజు, కళ్యాణం విజయ్‌లు ఎన్నికైనారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, గాదె మోహన్‌రెడ్డి, భూక్య జయరాం, ఫరీదుల యాదయ్య, కూకట్ల చంద్రమౌళి, దేవులపల్లి భాగ్యలక్ష్మి, ప్రజ్ఞాపురం శ్రీధర్, కళ్యాణం మురళి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా హరీశ్

బచ్చన్నపేట: యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎద్దుగూడెం గ్రామానికి చెందిన ఎద్దు హరీశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, తన నియామకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం

మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ఆలింపూర్ గ్రామానికి చెందిన పాకాల కుమారస్వామిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం కుమారస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గద్దల కోషోర్, ప్రధాన కార్యదర్శి సందెన రవీందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్, జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నిక

జఫర్‌గఢ్: వడ్డెగూడేనికి చెందిన తాటికాయల రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ శుక్రవారం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యతో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గోపా మండల అధ్యక్షుడిగా విజయ్‌గౌడ్

మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన పట్టపూరి విజయ్‌గౌడ్‌ను గోపా (గౌడఅఫిషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ శుక్రవారం తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి సుభాష్‌గౌడ్, కోశాధికారిగా మేడిపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా దోరి శ్రీధర్‌గౌడ్, కోడిమాల సురేష్‌గౌడ్, కార్యదర్శులు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

చర్య తీసుకోవాలి

జనగామ రూరల్: బీఆర్ అంబ్కేడ్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని కడగకుండా పూలతో అలంకరణ చేపట్టిన మున్సిపల్ కమిషనర్‌పై చర్య తీసుకోవాలని కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురామ్ డిమాండ్ చేశారు. అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.

ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలి

పాలకుర్తి టౌన్: వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్‌లో సీపీఐ(ఎంఎల్ లిబరేషన) జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ వారసులు చిట్యాల యాకయ్య పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

జనగామ రూరల్: మండలంలోని చీటకోడూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్, ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు.

దేవస్థాన డైరెక్టర్‌కు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన గోలి రాజశేఖర్ ఇటీవల చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన డైరెక్టర్‌గా నియామకం కాగా గ్రామానికి చెందిన స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొగుడుంపురం కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన వ్యాపారి చిల్పూరు దేవస్థాన డైరెక్టర్‌గా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అభ్యుదయయూత్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.

‘సీపీఎంను ఆదరించండి’

జనగామ రూరల్ : ప్రజా ఉద్యమాలు చేస్తున్న సీపీఎంను ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈనెల 27 28 తేదీల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో తలపెట్టిన సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పసరమడ్లలో ఇంటింటా నాయకులతో కలిసి ఆయన ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సాంబరాజు యాదగిరి, మల్లేశ్, ప్రభాకర్ యాదగిరి, కృష్ణమూర్తి, ఎల్లయ్య, సోమన్న, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు



నర్మెట: సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు



బచ్చన్నపేట: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బాల్‌రెడ్డి తదితరులు

నర్మెట: కాంగ్రెస్ ఏడాది ప్రజా పాలనను పురస్కరించుకుని కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో శుక్రవారం బాణాసంచాపేల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్థవంతమైన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు, గాదె మోహన్‌రెడ్డి, గొల్లపల్లి కుమారస్వామి, ఫరీదుల యాదయ్య, భూక్య జయరాం, పండ్ల బాలనర్సుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ప్రజాపాలన విజయోత్సవాలను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తిటౌన్: విజయోత్సవాల్లో అర్చకులు

సోమేశ్వరాలయంలో..

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్‌శర్మ, అనిల్‌శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.